
# భావి పౌరుల కోసం రాజ్యాంగ విలువల నిర్మాణం

### ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌లో అర్మేనియా



- అర్మేనియా అధికారికంగా అంతర్జాతీయ సౌర కూటమి (ఐ.ఎస్.ఎ) లో 104వ పూర్తి సభ్యదేశంగా చేరింది.

**ప్రధాన లక్ష్యాలు**

- 2030 నాటికి 1000 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సమకూర్చుకోవడం, 1000 గిగావాట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయడం, 1000 మిలియన్ల జనాభాకు సౌరశక్తిని, పర్యావరణ రహిత శక్తిని సరఫరా చేయడం ద్వారా ఏటా 1000 మిలియన్ టన్నుల ఉద్గారాలను తగ్గించడం.
- ప్రధాన కార్యాలయం హర్యానాలోని గురుగ్రామ్‌లో ఉంది.
- మొదటి శిఖరాగ్ర సమావేశం న్యూఢిల్లీలో 2018, మార్చి 11న జరిగింది.

### Ab Koi Bahana Nahi జాతీయ ప్రచారం



- దేశంలో లింగ ఆధారిత వివక్షను నిర్మూలించాలన్న ఉద్దేశంతో కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి అన్నపూర్ణా దేవి మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం (2024, నవంబర్ 25) సందర్భంగా Ab Koi Bahana Nahi జాతీయ ప్రచారాన్ని ప్రారంభించారు.

**లక్ష్యం :** దేశంలో లింగ ఆధారిత వివక్షను నిర్మూలించి లింగ సమానత్వాన్ని సాధించడం.

- ప్రజలు, ప్రభుత్వం, సామాజిక కార్యకర్తలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా ఈ ప్రచారాన్ని దేశవ్యాప్తంగా చేపడతారు.
- UN Women మద్దతుతో కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా ఈ ప్రచార కార్యక్రమాన్ని చేపడుతున్నాయి.
- రాజ్యాంగంలో ఆర్టికల్ 15 ప్రకారం మతం, జాతి, కులం, లింగ, జన్మస్థలం ఆధారంగా వివక్ష చూపకూడదు.




### భారత తొలి రాజ్యాంగ మ్యూజియం

- ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలో భారతదేశ తొలి రాజ్యాంగ మ్యూజియాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ప్రారంభించారు.

**ముఖ్యాంశాలు**

- 75వ భారత రాజ్యాంగ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ మ్యూజియంను ఏర్పాటు చేశారు.
- ఈ మ్యూజియంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ ఒరిజినల్ ఎడిషన్ (రాజ్యాంగ ప్రతి) ను రూపొందించడానికి దాదాపు ఐదేళ్లు పట్టింది. ఇందులో రాజ్యాంగ నిర్మాతల సంతకాలను పొందుపరిచారు.
- దేశ ప్రజలకు రాజ్యాంగం గురించి పూర్తి సమాచారాన్ని అర్థవంతంగా తెలియజేయడానికి, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్య విలువలను తెలియజేయడానికి ముఖ్యంగా భవిష్యత్తు దేశ నిర్మాతలైన యువతకు పరిపాలనలో రాజ్యాంగ విలువలను తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు.
- రాజ్యాంగ నిర్మాణంలో రాజ్యాంగ నిర్మాతలు అనుసరించిన ప్రతి విషయాన్ని ఈ మ్యూజియంలో ఏర్పాటు చేశారు.
- ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజాదా రాయగా (కాలిగ్రఫీ), నందలాల్ బోస్, ఇతర కళాకారులు ఒరిజినల్ టెక్స్ట్‌ను చిత్రించారు.

**ఎకోస్ ఆఫ్ లిబర్టీ(కుడ్యచిత్రం) :** రాహుల్ గౌతమ్ అనే కళాకారుడు గీసిన ఈ కుడ్య చిత్రం రాజ్యాంగ రాతప్రతుల్లోని అంశాలను ఆధునిక రూపకల్పనతో మిళితం చేస్తుంది.

**హోలోగ్రామ్ ప్రదర్శన :** ఒక అంతస్తులో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ హోలోగ్రామ్ ప్రదర్శన ఉంది.

**యానిమేషన్లు :** స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో మహిళల కృషిని, రాజ్యాంగ పరిషత్తులోని మహిళా సభ్యుల పాత్రను, వారి జీవితచరిత్రల గురించి యానిమేషన్ల రూపంలో ప్రదర్శనలు ఈ మ్యూజియంలో ఏర్పాటు చేశారు.

**విగ్రహాలు :** రాజ్యాంగ పరిషత్‌లో దాదాపు 300 మంది సభ్యుల జ్ఞాపకార్థం, వారి కృషికి గుర్తుగా ప్రతి ఒక్కరి విగ్రహాలను మ్యూజియంలో ఉంచారు.

**360 డిగ్రీల దృశ్యం :** స్వాతంత్ర్యానికి పూర్వపు భారతదేశ కాలానికి చెందిన సంఘటనలు సందర్శకులు చూడవచ్చు.

**సాంకేతికత :** ఈ మ్యూజియంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత గైడెడ్ టూర్స్, త్రీడీ ఇన్‌స్టాలేషన్లతో సహా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు.

- మల్టీమీడియా స్టోరీ టెల్లింగ్, భారత రాజ్యాంగ రూపకల్పనకు దారితీసిన సంఘటనల కాలక్రమాన్ని చెబుతుంది.
- ఐఐటీ మద్రాస్, సెంటర్ ఫర్ టెక్నికల్ నిపుణుల సహకారంతో మన భారత రాజ్యాంగ విలువలను, రాజ్యాంగ నిర్మాతల కృషిని సందర్శకులకు అవగాహన కల్పించేందుకు వినూత్నమైన ప్రదర్శనలను ఏర్పాటు చేసింది.

**భారత రాజ్యాంగం కొన్ని విషయాలు**

- భారత రాజ్యాంగ పరిషత్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని 1949, నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించింది. 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చింది.

**అతిపెద్ద లిఖిత రాజ్యాంగం :** రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది.

- రాజ్యాంగం రచించినప్పుడు రాజ్యాంగంలో 395 నిబంధనలు, 22 భాగాలు, 8 షెడ్యూళ్లు ఉండగా, ప్రస్తుతం 468 నిబంధనలు, 25 భాగాలు, 12 షెడ్యూళ్లు ఉన్నాయి.

### బుసాన్‌లో గ్లోబల్ ప్లాస్టిక్స్ ట్రీటీ

- నవంబర్ 25 నుంచి డిసెంబర్ 1 వరకు దక్షిణ కొరియాలోని బుసాన్‌లో జరగనున్న గ్లోబల్ ప్లాస్టిక్స్ ట్రీటీ కార్యక్రమానికి ముందు ఐక్యరాజ్యసమితి నిపుణులు నవంబర్ 22న రాబోయే ఒప్పందం ప్లాస్టిక్ సైకిల్ అన్ని దశల్లోని భాగస్వాములు జవాబుదారీగా ఉండాలని పేర్కొన్నారు.

**గ్లోబల్ ప్లాస్టిక్స్ ట్రీటీ అంటే..**

- గ్లోబల్ ప్లాస్టిక్స్ ట్రీటీ అనేది 2040 నాటికి ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి చట్టబద్ధంగా కట్టుబడి ఉండే ఒప్పందం.

**ఒప్పంద లక్ష్యం**

- ప్లాస్టిక్ ఉత్పత్తిని తగ్గించడం: ప్లాస్టిక్ ఉత్పత్తిని తగ్గించడానికి లక్ష్యాలను నిర్దేశించడం.
- సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను తొలగించడం: అనవసరమైన ప్లాస్టిక్ ఉత్పత్తులను



దశలవారీగా తొలగించడం.

- రీసైక్లింగ్‌ను పెంచడం: రీసైక్లింగ్‌ను మెరుగుపరచడంతో పాటు స్థిరమైన ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహించడం. అధికంగా ప్లాస్టిక్ ఉత్పత్తి చేస్తున్న దేశాలు రీసైక్లింగ్ పద్ధతి ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు తోడ్పడాలి.
- ఉత్పత్తిదారులు బాధ్యత వహించడం: ప్లాస్టిక్ తయారీ, ఉత్పత్తి, నిర్వహణకు ఉత్పత్తిదారులు బాధ్యత వహించడం.
- పర్యావరణ వ్యవస్థలను, ముఖ్యంగా సముద్ర పరిసరాలను రక్షించడం.
- సపోర్ట్ ఇన్నోవేషన్: వేస్ట్ మేనేజ్‌మెంట్ పద్ధతుల్లో ఇన్నోవేషన్‌కు మద్దతు ఇవ్వడం.
- సర్క్యులర్ ఎకానమీ పరివర్తన: సహజ వనరులను సంరక్షించడంతో పాటు వ్యర్థాలను తగ్గిస్తుంది పదార్థాలను ఉపయోగంలో ఉంచుతుంది.
- సాంకేతిక ఆర్థిక సహాయం అందించడం.
- పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించడం, వారికి ఆరోగ్యకరమైన పని పరిస్థితులను కల్పించడం.
- ప్లాస్టిక్‌తో తయారు చేసే వస్తువులకు ప్రత్యామ్నాయంగా స్టీల్ లేదా పర్యావరణహిత ఉత్పత్తులను ప్రజలు ఉపయోగించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం.

### నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్



- దేశవ్యాప్తంగా కోటి మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించేందుకు రూ. 2,481 కోట్లతో ప్రకృతి వ్యవసాయంపై జాతీయ మిషన్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
- ఇది వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలయ్యే కేంద్ర ప్రాయోజిత పథకం.
- ఉద్దేశం: భూసారాన్ని మెరుగుపరచడం, రసాయనాలు లేని ఆహారం అందించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడం.

**ముఖ్యాంశాలు**

- వచ్చే రెండేళ్లలో దేశవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో 15 వేల క్లస్టర్లలో 7.5 లక్షల హెక్టార్లలో ఈ మిషన్ కింద రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహిస్తారు.
- హెక్టారుకు ఏడాదికి రూ.15,000 చొప్పున మూడేళ్లపాటు ఆర్థిక సాయం అందించబడుతుంది.
- బయో ఇన్‌పుట్ రీసోర్స్ సెంటర్ల (బీఆర్సీల) ఏర్పాటు: రైతులకు ఉపయోగపడే జీవామృతం, బీజామృతం వంటి ఉత్పత్తులను అందుబాటులో ఉంచేందుకు 10 వేల బయో ఇన్‌పుట్ రీసోర్స్ సెంటర్ల (బీఆర్సీల)ను ఏర్పాటు చేస్తారు.
- మోడల్ డెమాన్‌స్ట్రేషన్ ఫామ్స్: ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి 2000 నమూనా సాగు భూములను కృషి విజ్ఞాన కేంద్రాలు, వ్యవసాయ వర్సిటీలు, రైతుల పొలాల్లో ఏర్పాటు చేస్తారు.
- శిక్షణా కార్యక్రమాలు: ఆసక్తి ఉన్న రైతులకు... ప్రకృతి వ్యవసాయంలో అనుభవజ్ఞులైన రైతులు, శిక్షకుల ద్వారా అక్కడ శిక్షణను ఇస్తారు.

### అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఎయిమ్ 2.0)

- స్టార్టప్‌లకు ఊతమిచ్చేందుకు రూ. 2750 కోట్లతో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో 2015, జనవరి 1న ప్రారంభించిన అటల్ ఇన్నోవేషన్ మిషన్ (ఎయిమ్)ను 2028; మార్చి 31 దాకా పొడిగిస్తూ రూ.2750 కోట్లతో ప్రతిపాదించిన 'ఎయిమ్ 2.0'కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
- ఎయిమ్ 2.0తో.. మెరుగైన ఉద్యోగాలు, సృజనాత్మక ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయి.

**ఏఐఎం 2.0 ప్రధానాంశాలు**

- అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు: ప్రాంతీయంగా జమ్మూకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల్లో కొత్తగా 2,500 అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనుంది.
- డీప్ టెక్ ఇనిషియేటివ్స్: డీప్ టెక్ స్టార్టప్ లకు ఊతమిచ్చేందుకు డీప్ టెక్ రియాక్టర్ అనే రీసెర్చ్ శాండ్ బాక్స్(sandbox)ను ప్రారంభించనున్నారు.
- పరిశ్రమలకు సహకారం: ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా పది పరిశ్రమ యాక్సిలరేటర్లను ఏర్పాటు చేయనున్నారు.
- లాంగ్వేజ్ ఇంక్లూజివ్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇన్నోవేషన్ (లిపి): ఇంగ్లిష్ మాట్లాడలేని ఆవిష్కర్తలకు మద్దతుగా 30 ప్రాంతీయ నవకల్పన కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.


**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్




### విద్య, ఉద్యోగ సమాచారం

#### హెచ్‌పీసీఎల్ లో....

**హెచ్‌పీసీఎల్ ఎల్ఎన్‌జీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** గ్రూప్ మేనేజర్, సీనియర్ మేనేజర్, సీనియర్ ఆఫీసర్
- **విభాగాలు:** సేఫ్టీ, ఫైర్, ఎలక్ట్రికల్, షిప్పింగ్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 19
- **వెబ్‌సైట్:** https://www.hplng.in

#### హాల్ లో...

**బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** సీనియర్ మెడికల్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్
- **విభాగాలు:** ఈఎన్‌టీ, మెడిసిన్, ఆర్థో, జనరల్ డ్యూటీ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 21
- **వెబ్‌సైట్:** www.hal-india.co.in

#### బెల్ లో...

**ఘజియాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో రెగ్యులర్/ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** జూనియర్ అసిస్టెంట్ (హెచ్‌ఆర్), డిప్యూటీ ఇంజినీర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 18
- **వెబ్‌సైట్:** http://www.bel-india.in

#### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : ఫిజిక్స్, సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ప్రపంచ మంచు చిరుతల దినోత్సవం ఎప్పుడు జరుపుకొంటారు?

1. 18వ ప్రవాసి భారతీయ దివస్‌ను వచ్చే ఏడాది జనవరి 8 నుంచి 10 వరకు ఏ రాష్ట్రం నిర్వహించనుంది?
   1) మధ్యప్రదేశ్ 2) కర్ణాటక
   3) తమిళనాడు 4) ఒడిశా
2. అంతర్జాతీయ నత్తి అవగాహన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?
   1) అక్టోబర్ 21 2) అక్టోబర్ 22
   3) అక్టోబర్ 23 4) అక్టోబర్ 24
3. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ ప్రకారం భారత్ సౌర పరికరాల దిగుమతులు 2030 నాటికి ఏటా ఎంతకు పెరగవచ్చు, 2024, మార్చితో ముగిసే ఆర్థిక సంవత్సరంలో సుమారు 7 బిలియన్ల నుంచి పెరుగుతుంది?
   1) 20 బిలియన్లు
   2) 25 బిలియన్లు
   3) 30 బిలియన్లు
   4) 35 బిలియన్లు
4. 2024, అక్టోబర్‌లో నేషనల్ సైన్స్ సెంటర్‌లో మొదటి కోల్ గ్యాలరీని ఏ నగరంలో ప్రారంభించారు?
   1) న్యూఢిల్లీ 2) ఛత్తీస్‌గఢ్
   3) బెంగళూరు 4) ముంబయి
5. లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ వెంబడి పెట్రోలింగ్ ఏర్పాట్లపై భారత్, చైనా అంగీకరించాయి. ఈ ఒప్పందం ఏ సంవత్సరంలో ప్రారంభమైన ఉద్రిక్తతకు, పరిష్కారానికి దారి తీస్తుంది?
   1) 2018 2) 2019
   3) 2020 4) 2021
6. భారత క్రీడాకారిణి దీపికా కుమారి ఏ క్రీడకు చెందినవారు?
   1) ఆర్చరీ 2) స్విమ్మింగ్
   3) స్క్వాష్ 4) షూటింగ్
7. 2024, అక్టోబర్‌లో విక్రమ్‌దేవ్‌దత్ ఏ మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు?
   1) విద్యాశాఖ 2) రవాణా శాఖ
   3) టెక్స్‌టైల్ శాఖ
   4) బొగ్గుగనుల శాఖ
8. 69 సంవత్సరాల వయస్సులో మరణించిన దేబ్రాజ్ రాయ్ ఏ రంగానికి చెందినవారు?
   1) చరిత్రకారుడు 2) రచయిత
   3) నటుడు 4) జర్నలిస్టు
9. పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ విభాగంలో ఎస్‌హెచ్‌ఆర్ఎం ఇండియా హెచ్‌ఆర్ అవార్డ్స్ 2024లో ఏ కంపెనీకి రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించాయి?
   1) SJVN 2) NHPC
   3) NTPC 4) Suzlon
10. ప్రపంచంలో అత్యధిక ర్యాంక్ పొందిన భారత టేబుల్ టెన్నిస్ ఆటగాడు?
   1) సౌమ్య ఘోష్ 2) శరత్ కమల్
   3) మనికంఠ బాత్ర 4) శ్రీజ ఆకుల
11. భారత్, ఏ దేశం ద్వైపాక్షిక నావికా విన్యాసాన్ని నసీమ్-అల్-బహర్ నిర్వహించాయి?
   1) ఒమన్ 2) ఫ్రాన్స్
   3) అమెరికా 4) జపాన్
12. టెస్ట్ క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 300 వికెట్లు తీసిన వ్యక్తి ఎవరు?
   1) రబాడ 2) బుమ్రా
   3) హార్దిక్ పాండ్య 4) సూర్యకుమార్
13. కొత్తగా విడుదల చేసిన పుస్తకం 'మౌంటెన్ మమ్మల్ ఆఫ్ ది వరల్డ్' రచయిత ఎవరు?
   1) తరుణ్ చుగ్ 2) కుల్దీప్
   3) అనిల్ రాథూరి 4) ఎంకే రంజిత్
14. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ 2024 ప్రకారం అత్యధిక సంఖ్యలో పేదలు ఉన్న దేశం?
   1) మెక్సికో 2) ఇండియా
   3) సోమాలియ 4) పాకిస్థాన్
15. ప్రపంచ మంచు చిరుతల దినోత్సవం ఎప్పుడు జరుపుకొంటారు?
   1) అక్టోబర్ 21 2) అక్టోబర్ 22
   3) అక్టోబర్ 23 4) అక్టోబర్ 24

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 2 | 3. 3 | 4. 1 |
| 5. 3 | 6. 1 | 7. 4 | 8. 1 |
| 9. 1 | 10. 4 | 11 .1 | 12. 1 |
| 13. 4 | 14. 2 | 15. 3 | |

1. 2023 కాళిదాస్ సమ్మాన్ అవార్డుకు ఎవరు ఎంపికయ్యారు?
   1) అరుణ సాయిరాం
   2) సురేంద్ర వర్మ
   3) వెంకటేష్ 4) రఘుపతి భట్
2. ఏ దేశం ఇటీవల ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకులో 69వ సర్వసభ్య దేశంగా మారింది?
   1) బ్రెజిల్ 2) సౌదీ అరేబియా
   3) ఈజిప్ట్ 4) ఇజ్రాయెల్
3. పశ్చిమ హిమాలయాల్లో కనుగొన్న కొత్త జాతి పాముకు ఏ హాలీవుడ్ స్టార్ పేరు పెట్టారు?



   1) లియోనార్డో డికాప్రియో
   2) జానీ డెప్
   3) టామ్ హ్యాంక్స్
   4) బ్రాడ్‌పిట్
4. రాజస్థాన్ ఎకనామిక్ రివైవల్ టాస్క్‌ఫోర్స్‌కు చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) హరిభౌ బగడే
   2) వాసుదేవ్ దేవ్‌నాని
   3) భజన్‌లాల్ శర్మ
   4) దివ్యకుమారి
5. 24వ జాతీయ పారా స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ ఏ రాష్ట్రం గెలుచుకుంది?
   1) మహారాష్ట్ర 2) తమిళనాడు
   3) కర్ణాటక 4) రాజస్థాన్
6. ఐక్యరాజ్య సమితి దినోత్సవాన్ని ఏటా ఏ తేదీన నిర్వహిస్తారు?
   1) అక్టోబర్ 22 2) అక్టోబర్ 24
   3) అక్టోబర్ 25 4) అక్టోబర్ 26
7. నేషనల్ పెన్షన్ సిస్టమ్ ట్రస్టు బోర్డు చైర్మన్‌గా పెన్షన్ రెగ్యులేటర్ ఎవరిని నియమించింది?
   1) విక్రమ్ 2) చిత్ర జయసింహ
   3) ఎ. జిందాల్
   4) విజయ రహత్కర్
8. ఎన్నో బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ రష్యాలోని కజాన్ నగరానికి చేరుకున్నారు?
   1) 16 2) 17
   3) 18 4) 19
9. మూన్‌లైట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించేందుకు ఏ అంతరిక్ష సంస్థ బాధ్యత వహిస్తుంది?
   1) ఇస్రో
   2) యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ
   3) రాస్‌కాస్మోస్ 4) నాసా

గ్రూప్స్ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

10. 2024, అక్టోబర్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని మలేరియా రహిత దేశంగా అధికారికంగా ప్రకటించింది?
   1) ఈజిప్ట్ 2) ఇండియా
   3) ఉగాండా 4) పాకిస్థాన్
11. 2024, అక్టోబర్‌లో వియత్నాం అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?
   1) Pham minh chinh
   2) To Lam
   3) Luong Cuong
   4) Nguyen Phu Trong
12. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్‌కు ఆర్బీఐ అంచనా వేసిన జీడీపీ వృద్ధి రేటు ఎంత?
   1) 6.8 శాతం 2) 7.2 శాతం
   3) 7.5 శాతం 4) 6.5 శాతం
13. ఇటీవల వ్యవసాయంలో నీటి కొరతపై రోమ్ డిక్లరేషన్‌ను ఏ సంస్థ సభ్యులు ఆమోదించారు?
   1) ఇంటర్నేషనల్ ఫండ్
   2) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్
   3) ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్
   4) ఏదీకాదు
14. 6జీ టెక్నాలజీకి సంబంధించి పేటెంట్లను దాఖలు చేయడం ఆధారంగా ఏ దేశం అగ్రస్థానంలో నిలిచింది?
   1) యూఎస్ఏ 2) చైనా
   3) జపాన్ 4) ఇండియా

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 4 | 3. 1 | 4. 3 |
| 5. 3 | 6. 2 | 7. 2 | 8. 1 |
| 9. 2 | 10. 1 | 11. 3 | 12. 2 |
| 13. 3 | 14. 2 | | |

1. 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా కంట్రీ ఆఫ్ ఫోకస్‌గా ఏ దేశం ఎంపికైంది?
   1) ఫ్రాన్స్ 2) ఆస్ట్రేలియా
   3) కెనడా 4) యూకే
2. భారతీయ నంబర్లను కాలర్ ఐడీగా ప్రదర్శించే స్పామ్ అంతర్జాతీయ కాల్స్‌ను గుర్తించి బ్లాక్ చేయడానికి ఇంటర్నేషనల్ ఇన్‌కమింగ్ స్పూఫ్డ్ కాల్స్ ప్రివెన్షన్ సిస్టమ్‌ను ఎవరు ప్రారంభించారు?
   1) అమిత్ షా
   2) జితేందర్ సింగ్
   3) జ్యోతిరాదిత్య ఎం సింధియా
   4) ఎస్. జయశంకర్
3. ఐటీ మంత్రి నవీకరణ ప్రకారం ఏఐ చిప్‌లను అభివృద్ధి చేయడానికి ఏ భారతీయ కంపెనీ ఎన్‌వీడియాతో భాగస్వామ్యం కలిగి ఉంది?
   1) రిలయన్స్ 2) విప్రో
   3) టీసీఎస్ 4) ఇన్ఫోసిస్
4. ట్రావెల్ ట్రెండ్స్ రిపోర్ట్ ప్రకారం 2025లో భారతీయ ప్రయాణికులు అత్యంత ప్రజాదరణ పొందిన గమ్యస్థానంగా ఏ నగరం బాకును అధిగమించింది?
   1) ముంబయి 2) హైదరాబాద్
   3) షిల్లాంగ్ 4) ఢిల్లీ
5. 2024, అక్టోబర్‌లో ఏది అక్విలో హౌస్ పీటీఈ లిమిటెడ్ ప్రతిపాదిత ఆవాస్ ఫైనాన్షియర్స్ లిమిటెడ్‌ను ఆమోదించింది?
   1) ఆర్బీఐ
   2) కాంపిటేటివ్ కమిషన్ ఆఫ్ ఇండియా
   3) మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్
   4) సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా
6. సర్దార్ పటేల్ ఎన్నో జయంతి కోసం భారత ప్రభుత్వం రెండు సంవత్సరాలు దేశవ్యాప్త వేడుకలను ప్రారంభించింది?
   1) 75 2) 100
   3) 150 4) 200
7. 2024, అక్టోబర్‌లో జేపీ మోర్గాన్ చేస్ బ్యాంక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) చిత్ర జయసింహ 2) అవిరల్ జైన్
   3) సందీప్ 4) ప్రణవ్ చావ్లా
8. జాబ్‌కార్డ్ లిమిటెడ్ బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన అనుబంధ సంస్థ ఏ క్రికెటర్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది?
   1) హర్లీన్ డియోల్
   2) శ్రేయాంక పాటిల్
   3) స్మృతి మంధాన
   4) హర్మన్‌ప్రీత్ కౌర్
9. ఫార్ములా 1 యునైటెడ్ స్టేట్స్ గ్రాండ్ ప్రిక్స్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
   1) చార్లెస్ లెక్‌లెర్క్
   2) లెవిస్ హామిల్టన్
   3) మాక్స్ వెర్‌స్టాపెన్
   4) సెబాస్టియన్ వెటెల్
10. ప్రపంచ మరుగుజ్జు దినోత్సవం ఏ రోజున జరుపుకొంటారు?
   1) అక్టోబర్ 23 2) అక్టోబర్ 24
   3) అక్టోబర్ 25 4) అక్టోబర్ 26
11. కొత్త క్షిపణి పరీక్ష పరిధిని ఏర్పాటు చేసేందుకు భద్రతపై క్యాబినెట్ కమిటీ నుంచి ఏ రాష్ట్రం ఆమోదం పొందింది?
   1) ఒడిశా 2) పశ్చిమబెంగాల్
   3) ఏపీ 4) రాజస్థాన్
12. 2024, అక్టోబర్‌లో రాజస్థాన్‌లోని ఏ ప్రదేశంలో సమాచార హక్కు మ్యూజియం కోసం పునాది రాయి వేశారు?
   1) బీవర్ 2) జైపూర్
   3) ఉదయ్‌పూర్ 4) జైసల్మేర్
13. ఇటీవల రియాద్‌లో భారతదేశ భాషా వారసత్వానికి సంబంధించి ఏ కార్యక్రమం జరుపుకొన్నారు?
   1) ప్రవాసీ పర్తిచారి 2024
   2) గ్లోబల్ ఇండియన్ కాన్ఫరెన్స్
   3) ఇండియా అరబ్ సమ్మిట్
   4) ప్రవాసీ భారతీయ దివస్
14. ఐటీబీపీ తన 63వ రైజింగ్ రోజును జరుపుకొంది. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఎప్పుడు స్థాపించారు?
   1) 1959 2) 1960
   3) 1962 4) 1965
15. గాంబియాపై 344 పరుగులు చేసి టీ20 ప్రపంచ రికార్డు సృష్టించిన దేశం?
   1) ఇండియా 2) ఆస్ట్రేలియా
   3) దక్షిణాఫ్రికా 4) జింబాబ్వే
16. 2024 గ్లోబల్ యాంటీ రేసిజం చాంపియన్‌షిప్ అవార్డును ఎవరు అందుకున్నారు?
   1) పీటీ ఉషా 2) ఉర్మిళా చౌదరి
   3) రఘుపతి 4) కలికేష్ సింగ్
17. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్‌కు ఏ దేశం మద్దతు ఇచ్చింది?
   1) నేపాల్ 2) శ్రీలంక
   3) భూటాన్ 4) మయన్మార్
18. భారత ప్రచురణ కర్తల సమాఖ్య ఏటా అందించే ఫ్రెండ్స్ ఆఫ్ పబ్లిషింగ్ అవార్డును ఎవరికి అందజేశారు?
   1) కే శ్రీనివాసరావు
   2) యానం వెంకట్‌రెడ్డి
   3) సౌమ్య
   4) జస్టిస్ హిమాకోహ్లి
19. క్లాడియా షిన్‌బామ్ ఏ దేశానికి తొలి మహిళా అధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేశారు?
   1) మెక్సికో 2) కెనడా
   3) బెల్జియం 4) అర్జెంటీనా

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 3 | 3.1 | 4. 3 |
| 5.2 | 6. 3 | 7.4 | 8. 2 |
| 9.1 | 10.3 | 11.3 | 12. 1 |
| 13.1 | 14.3 | 15.4 | 16. 2 |
| 17.3 | 18.1 | 19.1 | |


**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639